క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం: కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో వమ్మవరం, గెడ్డపాలెం, భీమవరం, గోకులపాడు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ లైనుకు ఆనుకుని ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపులో భాగంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

కోటవురట్ల: వరాహ నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. తహసీల్దారు తిరుమలబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గొట్టివాడ ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా దాడి చేసి ఆరు ట్రాక్టర్లను సీజ్ చేశారు. వీటికి ఎటువంటి అనుమతి లేకపోవడంతో పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్టు తహసీల్దారు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గురజాడ కళాక్షేత్రంలో జాగరణకు ఏర్పాట్లు


అభయాంజనేయ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఎస్.రాయవరం: మండల కేంద్రం ఎస్.రాయవరంలో సువర్చల సమేత అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా జాగరణ చేసే భక్తుల కోసం ఆలయానికి ఎదురుగా ఉన్న గురజాడ కళాక్షేత్రంలో ఏర్పాట్లు చేశారు. ఘంటసాల సినీ భక్తి గీతాలాపన కార్యక్రమం అలరించింది. స్థానిక భక్తులు స్వామి పూజలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాటు సారా నిర్మూలనతోనే గ్రామాలు సురక్షితం


బేతపూడిలో అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ ఎస్‌ఐ శేఖరం తదితరులు

దేవరాపల్లి: జీవితాలు నాశనం చేసే నాటు సారాను సమూలంగా నిర్మూలించి, గ్రామాలను రక్షించుకోవాలని చోడవరం ఎక్సైజ్ ఎస్‌ఐ ఎం.శేఖరం సూచించారు. మండలంలోని రైవాడ పంచాయతీ బేతపూడిలో నవోదయం 2.0లో భాగంగా కళా జాత ద్వారా అవగాహన కల్పించారు. నాటు సారా సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు, సంక్రమించే రోగాల గురించి ప్రజలకు వివరించారు. నాటు సారా తయారు చేయడం, విక్రయించడం చట్ట రీత్యా నేరమని, ప్రజలంతా దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. నాటు సారా ప్రభావం ఉన్న అన్ని గ్రామాల్లో స్థానిక పెద్దలను సభ్యులుగా ఉంచి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటి ద్వారా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొరువాడ, కొత్తభూమి గ్రామాల్లో..


కె.కోటపాడు: నాటుసారా సేవిస్తే వ్యాధుల బారిన పడతారని చోడవరం ఎక్సైజ్ ఎస్‌ఐ ఎం.శేఖరం తెలిపారు. మండలంలో కొరువాడ, కొత్తభూమి గ్రామాల్లో బుధవారం రాత్రి కళాజాత ద్వారా సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శేఖరం మాట్లాడుతూ నాటుసారా తయారు చేసే వారిపై కఠిన చర్యలను తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.అప్పలనాయుడు పాల్గొన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్


పోలీసుల అదుపులో సారా తరలిస్తున్న వ్యక్తి

నర్సీపట్నం: మాకవరపాలెం మండలం, బూరుగుపాలేనికి చెందిన యు. అడవులు అలియాస్ రాజుబాబు సారా తరలిస్తుండగా అప్పన్నదొరపాలెం వద్ద అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. అతని వద్ద నుండి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

శంభో శంకర


మునగపాక సాంబశివుని ఆలయంలో అభిషేకం చేస్తున్న భక్తుడు




పెదగుమ్ములూరులో అభిషేకాలు అందుకున్న బ్రహ్మలింగేశ్వరస్వామి


ఎస్.రాయవరంలో పూజలందుకుంటున్న బుర్రేశ్వరస్వామి


మునగపాక లింగరాయి గుడిలో అభిషేకం చేస్తున్న భక్తులు


వాద్రాపల్లిలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు


నామవరం స్వయంభూ రామలింగేశ్వరాలయంలో రుద్రాభిషేకం చేస్తున్న అర్చకులు


యలమంచిలి కొత్తపేట రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


ఉపమాక లక్ష్మణేశ్వరాలయంలో దర్శనానికి క్యూలో వేచి ఉన్న భక్తులు


కోటవురట్ల శివాలయంలో భక్తులు

నక్కపల్లి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం శైవక్షేత్రాలు భక్తులతో కళకళలాడాయి. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మంత్రంతో శివాలయాలు మార్మోగాయి. హరహర మహాదేవ శంభోశంకరా అంటూ శివనామ స్మరణతో భోళాశంకరుడ్ని దర్శించుకున్నారు. నక్కపల్లి మండలం ఉపమాకలో ఉన్న పురాతన లక్ష్మణేశ్వర స్వామి ఆలయం, ఒడ్డిమెట్టలో అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం, గొడిచర్లలో శేష లింగేశ్వరాలయంలో తెల్లవారుజామున 3 గంటల నుంచే స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. నామవరంలో స్వయంభూ రామలింగేశ్వరాలయంలో లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం చేశారు. రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఘనంగా జరిగింది. ఆయా ఆలయాల వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. ఉదయం స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. అర్చకులు శాస్త్రి, మణికంఠ, వి.మహేష్ ఆధ్వర్యంలో ఈ పురాతన శివాలయాల్లో పరమేశ్వరుడికి ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించారు. గొడిచర్ల, పాయకరావుపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శివాలయాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఉపమాక, గొడిచర్ల శివాలయాల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఎంపీడీవో సీతారామరాజు పర్యవేక్షించారు. దేవవరం, గొడిచర్ల, నెల్లిపూడి, సిహెచ్.ఎల్.పురం, నక్కపల్లిలో వీరభద్రుని ఊరేగింపు, ప్రభల ఊరేగింపు కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి.

ఎస్.రాయవరం: పెదఉప్పలం బ్రహ్మలింగేశ్వర స్వామి, ఎస్.రాయవరం బుర్రేశ్వరస్వామి, సర్వసిద్ధి సిద్ధిలింగేశ్వరస్వామి, పెదగుమ్ములూరు ఉమాలింగేశ్వరస్వామి, దార్లపూడి వరాహలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి రుద్రాభిషేకాలు నిర్వహించి జాగరణ చేశారు.

కోటవురట్ల: మండల కేంద్రంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, యండపల్లి శివారు ఆత్మలింగేశ్వరస్వామి ఆలయం, చినలింగాపురంలోని దుర్గా మల్లేశ్వర అయ్యప్ప ఆలయం, పాములవాకలోని నవదుర్గల పట్టాలమ్మతల్లి ఆలయంలో భక్తులు క్షీరాభిషేకాలు చేశారు. కోటవురట్ల ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో తహసీల్దారు తిరుమలబాబు, పాములవాక పట్టాలమ్మతల్లి ఆలయంలో ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, యండపల్లి ఆత్మలింగేశ్వరస్వామి ఆలయంలో డీటీ రమేష్ విధులు నిర్వహించారు.

పాయకరావుపేట: మహాశివరాత్రి సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. నామవరం, గోపాలపట్నం, పెద్దిపాలెం, సీతమ్మకొండపై ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మునగపాక: మునగపాకలోని లింగరాయిగుడిలో రుద్రాభిషేకాలను వేద పండితుడు సోమశేఖర శర్మ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. సాంబశివుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నాగులాపల్లిలోని పురాతన శివాలయానికి భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

వాద్రాపల్లిలోని దక్షిణేశ్వరుని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. సిరసపల్లిలోని వీరభద్రస్వామి ఆలయంతో పాటు శ్మశానవాటికలోని పరమేశ్వరున్ని పలువురు భక్తులు దర్శించుకున్నారు.

పాల్మన్‌పేటలో ప్రత్యేక వైద్య శిబిరం

పాయకరావుపేట: మహాశివరాత్రి సందర్భంగా పాల్మన్‌పేట గ్రామంలోని జగన్నాథస్వామి శివాలయం వద్ద భక్తులకు సౌకర్యార్థం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు భక్తులకు వైద్య సేవలు అందించి, అవసరమైన మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని ఈవోఆర్‌డీ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, ఏఎన్ఎంలు దివ్య, జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యలమంచిలి పట్టణం, గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్తపేట రామలింగేశ్వరస్వామి, త్రిమూర్తులు, సోస్కంధమూర్తి, శేషుగెడ్డ శివాలయం, సోమలింగపాలెం, కొక్కిరాపల్లి, ఏటికొప్పాక, కొత్తపాలెం, జంపపాలెం, పులపర్తి, పద్మనాభరాజుపేట శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తులు ఉపవాస దీక్ష బూని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. రాత్రి జాగరణ చేశారు. రుద్రాభిషేకాలు, శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. పలు చోట్ల భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పట్టణానికి ఆనుకుని ఉన్న గొల్లలకొండ, ఇతర కొండ ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. పలు చోట్ల శివాలయాల్లో బిల్వదళార్చనలు, స్తోత్రాలు జరిగాయి.

అచ్యుతాపురం: మండలంలోని పూడిమడక, దోసూరు, నునపర్తి, ఎర్రవరం, హరిపాలెం, అచ్యుతాపురం, దుప్పుతూరు, మార్టూరు, జగన్నాథపురం, చీమలాపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రంతా జాగారణ ఉండి శివనామ స్మరణ చేశారు. హరిపాలెంలో శివాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.


యలమంచిలి రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


హరిపాలెంలో పూజలు చేస్తున్న భక్తులు

పెంటకోట తీరంలో పుణ్య స్నానాలు


పెంటకోట తీరంలో సముద్ర స్నానాలు చేస్తున్న భక్తులు

పాయకరావుపేట: మండలంలోని పాల్మన్‌పేట, పెద్దూరు రత్నయ్యమ్మపేట, వెంకటనగరం, రాజానగరం, పెంటకోట సముద్ర తీరంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. పాయకరావుపేట, తుని, కోటనందురూ, నాతవరం తదితర మండలాల నుంచి భక్తులు బుధవారం తెల్లవారుజామున తరలివచ్చి సముద్ర స్నానాలు చేశారు. స్నానాలు చేసే భక్తులకు ఏవిధమైన ప్రమాదాలు జరగకుండా పెంటకోట మెరైన్ పోలీసు సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఆయా తీర ప్రాంతాల్లో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

పంచదార్ల క్షేత్రానికి శివరాత్రి శోభ


ఉమాధర్మలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


రాధామాధవస్వామి ఆలయంవద్ద శివలింగానికి నీళ్ళతో అభిషేకం చేస్తున్న భక్తులు


కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేసున్న అర్చక స్వాములు

రాంబిల్లి(యలమంచిలి): ప్రాచీన పుణ్యక్షేత్రమైన పంచదార్ల ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. బుధవారం వేకువజాము నుంచే ఫణిగిరి పర్వతం మీద కొలువైన ఉమాధర్మలింగేశ్వ స్వామివారి దర్శనానికి భక్తులు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చారు. కొండ దిగువన ఉన్న క్షేత్రపాలకుడు రాధామాధవస్వామి ఆలయం వద్ద ఉన్న ఐదు పుణ్యధారల్లో భక్యులు స్నానాలు చేసి, ఆలయం సమీపంలో ఉన్న శివలింగానికి, వరాహ లక్ష్మీనరసింహస్వామి పాదాలకు పవిత్ర పుణ్య జలంతో అభిషేకాలు చేశారు. కొండపై ఉన్న ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకస్వాములు వివిధ పంచామృతాలతో, పత్రి, ఫల పుష్పాలతో అభిషేకం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉన్న కాశీవిశ్వేశ్వర స్వామి, లలితా సహస్ర లింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రాంబిల్లి మండలంలో దిమిలి, వెల్చూరు, లాలం కోడూరు, కొత్తపట్నం తదితర గ్రామాలలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


మునగపాకలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్


అచ్యుతాపురం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ జనార్దనరావు


కోటవురట్లలోని పోలింగు కేంద్రం వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న తహసీల్దారు తిరుమలబాబు

మునగపాక: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ కోరారు. మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 106 పోలింగ్ కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఎంత మంది ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఎస్‌ఐ ప్రసాదరావును ఆదేశించారు. పోలింగ్ కేంద్రానికి దగ్గరలో ఎటువంటి ప్రచారం జరగకుండా చూడాలన్నారు. హెచ్‌సీ ధనరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల విచారణ వేగవంతం చేయాలని ఎస్‌ఐ ప్రసాదరావుకు సూచించారు.

అచ్యుతాపురం: అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ జనార్దనరావు పరిశీలించారు. 73 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్న ఈ కేంద్రంలో ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎన్నికల సామగ్రి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

కోటవురట్ల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తహసీల్దారు తిరుమలబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, ప్రాథమిక వైద్యానికి సంబంధించి సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఆయన మాట్లాడుతూ పటిష్ట భద్రత మధ్య పోలింగ్ జరుగుతుందని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. సంబంధం లేని వ్యక్తులు పోలింగ్ కేంద్రాల వద్దకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నక్కపల్లి: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. నక్కపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో 52 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం కేంద్రాలకు చేరుకున్నారు. పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

లోక కల్యాణార్థం విశ్వశాంతి మహా యజ్ఞం


యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

నర్సీపట్నం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సిటీ క్లబ్ వారు ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ గురువు మాఘన కృష్ణమూర్తి శాస్త్రి దంపతులచే హోమం జరిపించారు. సర్వదోష నివారణకు యజ్ఞం దోహదపడుతుందని కృష్ణమూర్తి శాస్త్రి పేర్కొన్నారు. ఈ యజ్ఞ క్రతువులో 108 మంది దంపతులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా దక్షిణేశ్వరరావు


నాయీ బ్రాహ్మణ సేవా సంఘ నూతన కార్యవర్గ సభ్యులు

మునగపాక: నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం మండల అధ్యక్షుడిగా కొడమంచిలి దక్షిణేశ్వరరావు ఎన్నికయ్యారు. మండలంలోని నాగులాపల్లి జగ్గయ్యపేట అగ్రహారంలోని పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షుడిగా ద్రాక్షారపు సూరప్పారావు, కార్యదర్శిగా కొడమంచిలి అప్పారావు, కోశాధికారిగా సిరిపల్లి రమణ, సలహాదారునిగా కె.శంకరరావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దక్షిణేశ్వరరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన నాయీ బ్రాహ్మణులకు పింఛన్ సదుపాయం కల్పించాలని, సెలూన్ షాపుల నిర్వహణకు ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చల్లపల్లి అచ్యుతరావు, జొన్నాడ సతీష్, రాయవరపు చిట్టిబాబు, మునగపాక శ్రీనివాసరావు, చల్లపల్లి కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం


దగ్ధమైన పూరిల్లు

బుచ్చెయ్యపేట: మండలంలోని ఎల్‌బీపీ అగ్రహారంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. సానబోయిన అప్పారావు ఈ పూరింట్లో నివశిస్తున్నారు. తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లగా మంటలు చెలరేగాయి. ఇంటిపై భాగంలో ప్లాస్టిక్ కవరు కప్పి ఉండటంతో మంటలు లోపలికి వ్యాపించాయి. మంటలను అదుపు చేయడానికి స్థానికులు ప్రయత్నించారు. చోడవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారొచ్చి మంటలు అదుపు చేశారు. సుమారు రూ. 2 లక్షల 50 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అప్పారావు తెలిపారు. ఫ్యాన్, బీరువా, బట్టలు, వంట సామగ్రి ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి.

ఆలయానికి పంచలోహ తలుపులు విరాళం


పంచలోహ తలుపులు అందజేస్తున్న దాతలు

మాడుగుల రూరల్: ఎం. కోడూరు గ్రామ దేవత మోదమాంబ ఆలయానికి గ్రామానికి చెందిన దాతల సహకారంతో పంచలోహ తలుపులు తయారు చేసి సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన గోకాడ గంగరాజు, కొండలరావు, అప్పాన రమణబాబు, అప్పాన చిన్నంనాయుడు, అప్పాన రవి ఆర్థిక సహకారంతో రూ. 50 వేలు విలువ చేసే పంచలోహ తలుపులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ముమ్మిన రమణబాబు, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, కొండలరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. నెం.52/2019, ఓ.ఎస్.నెం.81/2014

బిట్వీన్:
పల్లా శ్రీనివాస్ ... పిటీషనర్ / డి.హెచ్.ఆర్
మరియు
కట్టా చిన్న సత్యనారాయణ అనే కొండబాబు (డైడ్) వగైరాలు ... రెస్పాండెంట్స్

వేలం ప్రకటన

దిగువ వివరింపబడిన షెడ్యూలు ఆస్తి, పై కోర్టు వారిచే పై కోర్టునందు తేది 13.03.2025వ తేదీన ఉదయం 10:30 ని ల నుండి సా॥ 5 గంటల మధ్యలో బహిరంగ వేలం వేయబడును. కావున ఆశక్తి కలవారు సదరు వేలంలో పాల్గొని సదరు ఆస్తిని వేలంలో పాడుకొనగలరు.

:షెడ్యూలు ఆస్తి వివరములు:

ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, ఇదివరలో విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి స.ర., వేంపాడు గ్రామం డోరు నెం. 86-15, ఆరిసిసి స్లాబ్ ఇల్లు, ఖాళీ జాగా విస్తీర్ణం చ.గ. 200లు సమస్త డోర్లు, కిటికీలు, కరెంటు ఫిటింగ్స్ మరియు యాజమెంట్ హక్కులు వగైరాలతో హద్దుల మధ్యస్థంగా కలదు.
తూర్పు : అయినంపూడి శ్రీనివాసరాజు ఇల్లు; దక్షిణం : రామాలయం రోడ్డు; పడమర : కట్టా శ్రీను ఇల్లు; ఉత్తరం : వంకాయల రాజారావు ఇల్లు

పిటీషనరు విలువ : రూ. 1,50,000/- లు
అప్‌సెట్ విలువ : రూ. 4,00,000/-లు
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సలుగు కృష్ణ శేఖర్, అడ్వకేట్
లింగాలతోటకాలనీ, పాయకరావుపేట
అనకాపల్లి జిల్లా, సెల్ : 9848354568

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్:
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com